

హైదరాబాద్ వార్త

# 18 నుంచి 20 స్థానాలపై మజ్లిస్ ఫోకస్

**కనీసం 15 స్థానాల్లో గెలుస్తామని ధీమా**

**ప్రభుత్వ వ్యతిరేక ముస్లిం ఓట్లు కాంగ్రెస్‌కు పడకుండా**

**తామే ఎక్కువ సీట్లలో పోటీ చేయాలని మజ్లిస్ కొత్త వ్యూహం**

హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: పాతబస్తీకి పరిమితమైన మజ్లిస్ పార్టీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో దూకుడు ప్రదర్శించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మరిన్ని ప్రాంతాల్లో బరిలోకి దిగుతామంటోంది. అధికార బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయ రేసులో కాంగ్రెస్, బిజెపితో తాము కూడా ఉన్నామని చెబుతోంది. ఇందు కోసం ముస్లిం మైనార్టీ ఓటర్లు ఎక్కువ ఉన్న నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను రంగంలోకి దింపుతామని మజ్లిస్ నేతలు ఉంటున్నారు. అధికార బిఆర్‌ఎస్‌తో మైత్రి బంధం కొనసాగిస్తూనే ముస్లిం ప్రాబల్యం కలిగిన స్థానాల్లో బరిలోకి దిగాలని భావిస్తోంది. పార్టీ సంస్థాగతంగా బలంగా ఉన్న 18 నుంచి 20 స్థానాలపై అధిష్టానం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వాటిలో బరిలో దిగి ఎట్టి పరస్థితుల్లోనైనా కనీసం 14 స్థానాలు తగ్గకుండా చేజిక్కించుకునే విధంగా ప్రయత్నాలు ప్రారంభించింది. బరిలో దిగే కొత్త స్థానాల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు అభ్యర్థుల అన్వేషణలో పడినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నికల బరిలో దిగే స్థానాల్లో స్నేహపూర్వకంగా బిఆర్‌ఎస్‌తో తలపడుతూనే పోటీ చేయని స్థానాల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

అధికార పార్టీ గత ఎన్నికల మాదిరిగా ఈసారి కూడా మజ్లిస్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధమైంది. ఏకంగా అధికార పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ ఇటీవల మజ్లిస్‌ను ఫ్రెండ్లీ పార్టీ అంటూనే గ్రేటర్ పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాలకు మజ్లిస్‌తో కలిసి క్లీన్ స్వీప్ చేస్తామని ప్రకటించారు. మజ్లిస్ పార్టీ అధినేత ఒవైసి సైతం కెసిఆర్ వ్యాఖ్యలను స్వాగతిస్తూ మైత్రి బంధం కొనసాగుతుందని ప్రకటించారు. గత ఎన్నికల్లో కూడా ఇరు పార్టీల మధ్య స్నేహంతో మజ్లిస్ పరమితి స్థానాల్లో పోటీ చేసి ఇతర బిఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటించింది. గులాబీ అభ్యర్థులను గట్టెక్కించింది. అయితే, ఈసారి బిఆర్‌ఎస్, బిజెపికి బీటీమ్‌గా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నందున గులాబీ పార్టీకి తాము మిత్రపక్షంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తే అసలుకే మోసం వస్తుందని మజ్లిస్ నేతలు గుర్తించారని తెలుస్తోంది. అందుకే వారు వ్యూహాన్ని మార్చుకుంటున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బిఆర్‌ఎస్‌కు రాష్ట్రంలో ఎదురు గాలి వీస్తోందని, ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బిఆర్‌ఎస్ వ్యతిరేక ముస్లింల ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే అవకాశం ఉన్నందున దానిని నివారించేందుకు మజ్లిస్ కొత్త వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ముస్లీంల ఓట్లు కాంగ్రెస్‌కు పడకుండా తామే ఎక్కువ సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత సిట్టింగ్ స్థానాల కంటే రెట్టింపు స్థాయిలో చేజిక్కించుకునే విధంగా మజ్లిస్ రాజకీయ వ్యూహరచన చేస్తోంది. 2014లో 21 సీట్లలో పోటీ చేసిన మజ్లిస్ 7 స్థానాల్లో విజయం సాధించింది. 2018లో పోటీ చేసిన 9 సీట్లలో 7 స్థానాల్లో విజయం సాధించింది. ఈసారి పాతబస్తీలోని సిట్టింగ్ స్థానాలైన మలక్‌పేట్, చార్మినార్, నాంపల్లి, చంద్రాయణగుట్ట, యకూత్‌పురా, బహదూర్‌పురా, కార్వాన్‌తో పాటు మిగతా స్థానాల్లో సైతం బరిలో దిగాలని భావిస్తోంది. గత ఎన్నికల్లో రెండోస్థానంలో నిలిచిన రాజేంద్రనగర్‌తోపాటు అంతకు ముందు గణనీయమైన ఓట్లు సాధించినే అంబర్‌పేట, జూబ్లీహిల్స్ స్థానాలపై మజ్లిస్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అదే విధంగా ముషీరాబాద్, ఉప్పల్, మహేశ్వరం, శేరిలింగంపల్లి స్థానాల్లో పోటీ చేయడానికి మజ్లిస్ ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. బిఆర్‌ఎస్‌కు రాష్ట్రంలో ఎదురుగాలి వీస్తోందని, ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అభిప్రాయం వ్యక్తమవుతున్నాయి. బిఆర్‌ఎస్ వ్యతిరేక ముస్లింల ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే అవకాశం ఉన్నందున దానిని నివారించేందుకు మజ్లిస్ కొత్త వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ముస్లిం ఓట్లు కాంగ్రెస్‌కు పడకుండా తామే ఎక్కువ సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.



## నగరంలో కుండపోత వర్షం

హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : ఆదివారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంతో నగరం ఉలిక్కిపడింది. బంగాళాఖాతంలో వాయుగుండం, విదర్భ, కోస్తా ఆంధ్రప్రదేశ్‌పై ఏర్పడిన ద్రోణి కారణంగా వర్షాలు కురిశాయి. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, బాచుపల్లి, ప్రగతినగర్, నిజాంపేట్, బోరబండ, అల్లాపూర్, యూసుఫ్‌గూడ, సనత్‌నగర్, అమీర్‌పేట్, మైత్రీవనం, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, అమక్‌పేట్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హాయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, నాగోల్, బోడుప్పల్, రామంతాపూర్, తార్నాక, అంబర్‌పేట, కాచిగూడ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. వర్షం ప్రభావంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షపు నీటితో రోడ్లు చెరువులను తలపించాయి. మరో రెండు మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గంటలకు 30 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## ఆర్యవైశ్య హాస్టల్స్‌కు దేశంలో ప్రత్యేక స్థానం

**మాజీ మంత్రి టీజీ వెంకటేష్**



శంఖుస్థాపన చేస్తున్న మాజీ మంత్రి టీజీ వెంకటేష్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: పేద విద్యార్థులకు విద్య, వసతి కల్పిస్తున్న ఆర్య వైశ్య హాస్టల్స్‌కు దేశంలోనే ప్రత్యేక స్థానం ఉందని మాజీ మంత్రి టీజీ వెంకటేష్ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్‌లోని ఆర్యవైశ్య హాస్టల్ నందు వాసవీ ఆర్యవైశ్య టీజి లక్ష్మి వెంకటేష్ లేడీస్ హాస్టల్ నిర్మాణానికి ఆయన వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ చైర్మన్ గంజి రామౌళి గుప్తా, రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తాలతో కలసి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య హాస్టల్స్‌లో ఉంటూ చదువుకున్న అనేక మంది దేశంలో ఉన్నత స్థానాలలో ఉన్నారని తెలిపారు. పేద కుటుంబాలకు అనేక మంది ఆర్యవైశ్యులతో పాటు ఇతర కులాలకు చెందిన విద్యా ర్థులు కూడా ఉన్నత చదువులు చదువుకునేందుకు ఈ హాస్టల్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి, రాజకీయాలలో సైతం రాణించాలని సూచించారు. గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ సుమారు ఆరు కోట్లతో నిర్మిస్తున్న లేడీస్ హాస్టల్ నిర్మాణాన్ని ఆర్యవైశ్య దాతల సహకారంతో త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఐఎఎస్, ఐపీఎస్‌లు చదువుకునే విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ తమ ట్రస్ట్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గెల్లి రమేష్, ట్రస్ట్ కోశాధికారి ప్రభాకర్, సంఘం నాయకులు రమేష్‌రాం, శ్రీనివాస్ గుప్తా, కాంచం కృష్ణమూర్తి గుప్తా, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.



సెంట్రల్ పీస్,వెల్ఫేర్ కమిటి సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పాతబస్తీకి చెందిన హైదరాబాద్ సిటీ ఆల్ జోన్స్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీకిషన్‌శర్మను సన్మానిస్తున్న దృశ్యం

## మైనంపల్లిపై డిజిపి, ఎన్నికల అధికారికి ఫిర్యాదు

**ఎమ్మెల్యే ప్రోత్సాహంతో**

**పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారు**

**బిజెవైఎం జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్**

అల్వాల్, సెప్టెంబరు 3 ప్రభాతవవార్త: మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తనపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని పేర్కొంటూ బిజెవైఎం జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్ డిజిపితో పాటుగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. తన ప్రమేయం లేని విషయాలులోనూ పోలీసులను వాడుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులుతో పాటుగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. సాయి ప్రసాద్ ఫిర్యాదుకు స్పందించిన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ డిజిపికి లేఖ రాశారు. ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. కొడుకు మెదక్ టిక్కెట్ విషయంలో మంత్రి హరీశ్‌రావుపై ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఇది మరువక ముందే మరో ఆడియో వాయిస్ బయట పడడంతో మైనంపల్లి హట్ టాపిక్‌గా మారారు. బిఆర్‌ఎస్ పార్టీలో వివాదం ఇంకా కొనసాగుతున్న సమయంలోనే సాయి ప్రసాద్ పలు యూట్యూబ్ చానెళ్ళకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తనను మర్డర్ చేయడానికి మైనంపల్లి ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. వాడు వీడు అంటూ మీడియాలో రెచ్చిపోయి మాట్లాడారు. మల్కాజిగిరిలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో అనవసరంగా తనపై నోరు పారేసుకుంటున్న వారికి ఇదే ఆఖరి హెచ్చరిక అంటూ మైనంపల్లి వార్నింగ్ ఇచ్చారు. ఇదిలా ఉండగా సాయి ప్రసాద్ ఎమ్మెల్యేపై డిజిపి, ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేయడం ద్వారా వివాదం మరింత ముదిరే అవకాశాలు కనపడుతున్నాయి.

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 3 ప్రబాతవార్త : గుర్తు తెలియని 45 సంవత్సరాలు వయస్సు గల ఓ వ్యక్తి మృత దేహాన్ని రాజేంద్రనగర్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురికి తరలించారు. ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం.. కాళీమాత మందిరం,ఎన్ఎఫ్‌సి కాలనీ రహదారి లో ఆదివారం నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని నలభై ఐదు సంవత్సరాల వయస్సు గల వ్యక్తి కింద పడి మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు మృతి చెందిన గుర్తు తెలియని ఆ వ్యక్తి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురికి తరలించారు.చని పోయిన వ్యక్తి దేహంపై షర్టు,లుంగీ ఉన్నాయి.ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి విక్రయిస్తున్న యువకుడు అరెస్ట్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఒక రౌడీ షీటర్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసుల సహకారంతో గాంధీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. గాంధీనగర్ సీఐ ఎస్.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మోండా మార్కెట్‌లో కూరగాయల వ్యాపారం చేసే కొత్తపల్లి దినకర్ (24) గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అవసరమైన వాళ్లకు గంజాయి విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందుకున్న గాంధీనగర్ పోలీసులు ఎస్ఐ బి.జీవన్‌రెడ్డి ఇతర సిబ్బందితో కలసి ఆదివారం అతనిని అరెస్ట్ చేశారు. గంజాయి విక్రయించటమే కాకుండా దినకర్ బ్లేడు తన దగ్గర ఉంచుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ నేరాలకు పాల్పడే వాడని, ఈ క్రమంలో సీసీ నగర్‌లో నివాసం ఉండే భానుప్రకాష్ అనే వ్యక్తి తన ఇంటి ముందు కూర్చుని ఉన్న సమయంలో రౌడీషీటర్ దినకర్ అతనితో గొడవపడి, బ్లేడుతో ముఖంపై గాయపరిచాడు. బాధితుడు భాను ప్రకాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు రవికుమార్ తెలిపారు.

## సహాయం ఎంతనేదికాదు చేసే మనస్సుండాలి

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**



పేదబ్రాహ్మణ మహిళలకు నిత్యావసర సరుకుల డా. కెవిఆర్‌కిట్‌లను పంపిణీచేస్తున్న రమణాచారి

నాంపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : కష్టాల్లో ఉన్నవారికి చేస్తున్న సహాయం ఏమిటి, ఎంతనేది కాదు చేసే మనస్సుండాలి మనిషికి అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణా చారి అన్నారు. బ్రాహ్మణ సేవావాహిని ఆధ్వర్యంలో శ్రావణమాసం, 7న గోకులాష్టమిని పురస్కరించుకొని పేద బ్రాహ్మణ మహిళలకు నిత్యావసర సరుకుల డా.కెవిఆర్-కిట్‌ల పంపిణీ రెడ్‌హిల్స్‌లోని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమణాచారి రఘుకిరణ్, భరత్, అపర్ణ తదితరులతో కలిసి 50మందికి పైగా పేదబ్రాహ్మణ మహిళలకు డా.కెవిఆర్‌కిట్‌లతోపాటు ప్రయాణ ఖర్చులకుగాను నగదు అందించి ప్రసంగిస్తూ రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం, విద్య, ఉద్యోగాల కోసం గోపన్నపల్లిలో ప్రభుత్వం ఉచితం అందజేసిన స్థలంలో బ్రాహ్మణుల అన్ని సౌకర్యాలతో కూడిన ఆత్మగౌరవ భవనం బ్రాహ్మణ సదనం ప్రారంభించుకోవడం జరిగిన విషయాన్ని గుర్తుచేస్తూ కొంత ఆదాయం కలిగిన వారికి 10వేల రూపాయలకే ఇవ్వడం జరుగుతుందని, ఇవేకాక మరిన్ని పథకాలున్నాయని, ఈ అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని రమణాచారి సూచించారు.

## మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

**కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి**



భూగర్భ డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి

నార్సింగి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ వార్డులో మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. వార్డులో పరిధిలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న భూగర్భ,డ్రైనేజీ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామిని నెర వేర్చుతున్నామని తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం: ప్రకాశ్‌గౌడ్



మంచిరేవులలో 44 లక్షల రూపాయలతో నిర్మించిన అంబేద్కర్ భవన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నార్సింగి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలోని మంచిరేవులలో 44 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్.బి.ఆర్.అంబేద కర్ భవనాన్ని ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖా యాదగిరి,వైస్ చైర్మన్ గోర్ల వెంకటేష్ యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు.అదే విధంగా రెండు కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న మల్టీ పర్పస్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. మన రాష్ట్రం అన్ని రంగాలలోను దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంల కమిషనర్ సురేందర్‌రెడ్డి బిఆర్‌ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సింహ్మా, సీనియర్ నాయకులు మేకల ప్రవీణ్ యాదవ్,పిన్న రమేష్, కౌన్సిలర్లు, పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కేంద్రం నిధులతో కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులు

బేగంపేట సెప్టెంబరు 3, ప్రభాతవార్త : సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పలు పనులను చేపట్టి పూర్తి చేయగలుగుతున్నామని కంటోన్మెంట్ బోర్డు వైస్ ప్రశిడెంట్ జె.రామకృష్ణ అన్నారు.ఆదివారం కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధిలోని వార్డు 2 రసూల్‌పురా క్రాస్ రోడ్స్ వద్ద నూతన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు 2 ఎస్సీ మోర్చా ప్రశిడెంట్ జగన్, శ్రీహరి, సుదర్శన్, సత్యనారాయణ, కిషోర్, నవీన్,బాబు,శ్రీరాములు, మహేష్, సమీర్ పాల్గొన్నారు.

## గోషామహాల్ బరిలో మాజీ కార్పొరేటర్

**గోషామహాల్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ టికెట్టుకు నెలకొన్న తీవ్రపోటీ**



మమత సంతోష్ గుప్త

గోషామహాల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2016 సంవత్సరంలో నిర్వహించిన మహానగరంలో సంస్థ కార్పొరేషన్ ఎన్నికల్లో గన్‌ఫౌండ్రి డివిజన్ అప్పట్లో టిఆర్‌ఎస్ అభ్యర్థిగా పి.మమత సంతోష్ గుప్త కార్పొరేటర్ విజయ సాధించారు. మరో రెండు తాను డివిజన్ ప్రజలకు అందు బాటులో ఉంటూ అనేక అభివృద్ధి చేపట్టడం ద్వారా ప్రస్తుత బిఆర్‌ఎస్ అధిష్టానం స్టాండింగ్ కమిటి సభ్యురాలుగా నియమించారు. రెండవ సారి జరిగిన ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు.ఐనప్పటికి గోషామహాల్ నియోజకవర్గంలోని ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. 2023 సంవత్సరం డిసెంబర్ మాసంలో జరిగే ఎన్నికల్లో గోషామహాల్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఆర్‌ఎస్ నుంచి పోటి చేసేందుకుగాను ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. దీనికి తోడు నియోజకవర్గంలో ఈసారి గోషామహాల్ నియోజక వర్గం నుంచి బరిలో ఉంటుందని జోరుగా చర్చ జరుగుతుంది. ఆమెకు జనం నుంచి రాజకీయాలకు అతీతంగా ఆమె ధైర్యాన్ని, తెగువను. నిజాయితీని కొనియాడారు. అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటుందని ప్రజలు అంటున్నారు.మమత గుప్త టిక్కెట్ తీసుకుని వస్తే గెలిచే అవకాశాలు అధికంగా ఉన్నట్లు జోరుగా నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. నాటి మహారాజ్ గంజ్ నియోజకవర్గం నుంచి నేటి గోషామహాల్ నియోజకవర్గం వరకు వివిధ పార్టీల నుంచి పురుష్యులు బరిలోమఉన్నారని, ప్రస్తుతం గోషామహాల్ నియోజక వర్గం నుంచి మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్ గుప్త జోరుగా టిక్కెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది. ఎస్సీ సామాజికవర్గం కావడంతో పాటు ఇతర కులాల సంఘాల మద్దతు కూడా సంపూ ర్ణగా ఉంటుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో మొట్ట మొదటిసారిగా మహిళాకు కేటాయిం చడం ద్వారా బిఆర్‌ఎస్‌కు మంచి పేరు వస్తుందని ప్రజలు అంటున్నారు. మమత సంతోష్‌గుప్తకు టిక్కెట్ కేటాయిస్తే గెలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక ఓట్లు నియోజక వర్గంలో 40 నుంచి 50 వేల ఓట్ల వరకు ఉంటాయని తెలిసింది.దీనికి తోడు ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు పథకం కూడా కొంత మేరకు విజయానికి తోడ్పాటు ఉంటుంది. కాగా ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్, ఉద్యమ నేత ఆర్వీ మహేందర్‌కుమార్, బిఆర్‌ఎస్ నాయకులు మాజీ శాసన సభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్, గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్‌లు బరిలో ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. కాని ఈసారి గోషామహాల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ టిక్కెట్‌ను మహిళాకు కేట యించాలని అందుకే మొదటి జాబితాలో ఎవరి పేరు ప్రకటించకుండా ఉంచినట్లు తెలిసిందే. గోషామహాల్ నియోజక వర్గం బిజెపి అభ్య ర్థిని ఓడించాలంటే మహిళాను బరిలో దించేందుకు గాను చర్చ జరుగుతుం దని ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఉంది. మహిళా జాబితాలో మమత గుప్త మొదటి స్థానంలో ఉందని ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా తెలిసింది.

## తెలుగు జాతి వైభవాన్ని ఇనుమడింపచేసిన హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు

**తెలంగాణ పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త**



ప్రసంగిస్తున్న తెలంగాణ పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త, చిత్రంలో కళావిఎస్. నార్దనమూర్తి

చిక్కడపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: హరికథా ప్రక్రియకు విశేష ప్రాచుర్యం తెచ్చిన హరికథా పిథామహుడు ఆధిభట్ల నారాయణదాసు అభినందనీయులు అని తెలంగాణ పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఎందరో మహానుభావులు మధురస్మృతుల కార్యక్రమంలో భాగంగా హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జయంతి సభ గానసభ అధ్యక్షులు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బి.జయరాములు, కథక్‌కళాక్షేత్ర అధినేత పండిట్ అంజుబావు, గానసభ పాలకమండలి సభ్యురాలు భమిడి ఉష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లేటి దామోదర్ గుప్త మాట్లాడుతూ ప్రాచీన కళ హరికథ అని, ప్రతి ఒక్కరు కళాకారులను గౌరవించాలని, ప్రాచీన కళా సంప్రదాయాలను బ్రతికించుకోవాలని అన్నారు. అనేక కళల సమ్మేళనం హరికథ అని అన్నారు. ఆనందాన్ని, వినోదాన్ని హరికథ అందిస్తుందని, అటువంటి హరికథలను బ్రతకించుకోవడంతో పాటు హరికథకులను ప్రతి ఒక్కరు ఆదరించి గౌరవించుకోవాలన్నారు.

## బిజెపి, బిఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలు అత్యంత ప్రమాదకరం




సమావేశంలో ప్రసంగిస్తున్న ఇ.టి.నర్సింహ్మా.చిత్రంలో బోస్, ప్రేమ్‌పావని, చాయాదేవి తదితరులు

సైఫాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: కార్పోరేట్ మతోన్మాద బిజెపి, నయా నిరంకుశ బిఆర్‌ఎస్, పచ్చి అవకాశవాద ఎంఐఎంల భాగస్వామ్యం దేశానికి, రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని, విభజన భావం కలిగిన బిజెపితో బిఆర్‌ఎస్, ఎంఐఎంల రహస్య పొత్తు బట్టబయలు అయిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.ట.నర్సింహ్మా ఆరోపించారు. బిజెపి విద్వేష భావజాలం కారణంగా దేశవ్యాప్తంగా గిరిజనులు, దళితులు, మహిళలు, బలహీన వర్గాల ప్రజలు, మహిళలు, ముస్లింలు భయంతో జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సిపిఐ హైదరాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి అధ్యక్షత వహించారు. ఇ.టి.నర్సింహ్మా మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలను దేశ, రాష్ట్ర ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బిజెపి, బిఆర్‌ఎస్, ఎంఐఎం లాంటి రాజకీయ దొంగలు ప్రజల జీవితాలను, భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్, నాయకులు ప్రేమ్‌పావని, బి.వెంకటేశం, స్టాలిన్, మోటూరు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## అర్థరాత్రైనా ప్రజలకు అందుబాటులో ఉంటా

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. వారిసిగూడకు చెందిన పలువురు యువకులు సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పద్మారావు గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు తాము నిత్యం అందుబాటులో ఉంటు వారికి అవసరమైన సేవలు అందిస్తుంటామని చెప్పారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఎలాంటి పరస్థితిలో నైనా అవసరం పడి వచ్చిన ప్రతి వారికి పలకరించి వారి సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరి స్తుంటామని తెలిపారు. అర్థరాత్రి వరకు అందుబాటులో ఉండి ప్రజల బాగోగులు చూడడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పని చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. సాగర్ ఎన్‌క్లేవ్ వద్ద పనులు నత్తనడకన సాగుతున్నాయని, సాగర్ ఎన్‌క్లేవ్ నుంచి కె.కె. గార్డెన్స్‌కు వెళ్లే దారి మూలమలుపు వద్ద గుంత త్రవ్వి దాదాపు 10 నెలలు గడుస్తున్నా ఎలాంటి ప్రయోజనంలేదని సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు తన వద్ద మొరపెట్టుకున్నారని అధికారులను పిలిపించి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజుల నుంచి ప్రజలు ఇబ్బందులు పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. 3రోజుల్లో పనులు ప్రారంభం చేయకపోతే వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి మరొకరికి అవకాశం ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా పిండి పుల్లారెడ్డి నుంచి ఈదులకంటి రాంరెడ్డి గార్డెన్స్‌వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభం చేయాలని, ద్వారక తిరుమల కాలనీ నుంచి పిండిపుల్లారెడ్డి కాలనీ వరకు వరదనీరు పోయే విధంగా పక్క ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.అశోక్ రెడ్డి, డిఈలు కోటేశ్వరరావు, కనకయ్య, ఏఈ హేమునాయక్ పాల్గొన్నారు.

## తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దర్శన్ నియామకం



దర్శన్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేతరి దర్శనంను నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తుర్కయంజాల్ కాంగ్రెస్ అధ్యక్షులు కౌన్సిలర్ కొత్తకుర్మా మంగమ్మ, టిపిసిసి సెక్రెటరీ కొత్తకుర్మా శివకుమార్ ఉత్తర్వులను జారీ చేసారు. ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో పదవిని అప్పగించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలు, నాయకులను కలుపుకుపోతూ వచ్చే ఎన్నికలలో పార్టీ గెలుపుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతిగళ్ళ మైపాల్, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్,కాకుమాను సునీల్,కోసికే ఐలయ్య, గుడ్ల తిరుమలేష్, గుండా నరసింహ, శ్రీశైలం, మేతరి సురేష్, చెక్క రమేష్, సదా, రాజేష్, పవన్, శివ, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నందిహిల్స్ కాలనీ అభివృద్ధికి చర్యలు : కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని సమర్పిస్తున్న కాలనీవాసులు

**హయత్‌నగర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** నందిహిల్స్ కాలనీలో పూర్తిస్థాయిలో డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం కల్పించానని అదేవిధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాలనీలో సిసి రోడ్లు త్వరలో సాంక్షన్ చేస్తానని, కాలనీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. అలాగే అన్ని పోలింగ్ బూత్లలో నూతన ఓట్ల నమోదు కార్యక్రమం ఉందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కాలనీవాసులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జంగయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, ఖలీల్, యాదయ్య, నాగేశ్వరరావు, జీవన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డినగర్ అభివృద్ధికి కృషి : బండారి

**రామంంతాపూర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** రామంతాపూర్ రాంరెడ్డినగర్ కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రామంతాపూర్ రాంరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాంరెడ్డినగర్‌లో నెలకొన్న సమస్యలపై తనకు అవగాహన ఉందని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, కాలనీ నేతలు సత్యనారాయణగౌడ్, వెంకన్న, సాగర్, నరసింహారెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర బస్తీలో ఘనంగా బోనాల పండుగ



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి తదితరులు

**సైదాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ఐఎస్‌సదన్ డివిజన్ వడ్డెర బస్తీలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన...** ఎస్బిహెచ్ ఆఫీసర్స్ కాలనీ పార్క్‌లో టైల్స్ ఇంటర్ లాకింగ్ పనులను కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, శ్రీనివాస్, రఘు, సోమయ్య, సుధీర్, ముల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎరుకల కులస్థులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వాలి : ఎస్‌వి కృష్ణప్రసాద్

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ ఎరుకల నాంచారమ్మ బస్తీలో గత 30సంవత్సరాల నుంచీ నివాసం ఉంటున్న ఎరుకల కులస్థులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరి చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం టిటిడిపి ఇన్చార్జి ఎస్వీ కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. నిరాహార దీక్ష చేస్తున్న ఎరుకల కులస్తులకు ఆదివారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ప్రభుత్వ అధికారులు ఇక్కడ నివాసముంటున్న వారి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఎరుకల కులస్థులకు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలంటూరు. ఎరుకల కులస్తులకు కేటాయించిన అనంతరమే ఇతరులకు ఇవ్వాలన్నారు. నివాసం ఉన్న వారిని కాళీ చేయించి ఇప్పుడు లాటరీ పేరిట ఎరుకల కులస్తులను మోసం చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటిచ్చిన విధంగా 83 ఎరుకల కుటుంబాలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వారికి అన్యాయం చేస్తే తెలుగుదేశం పార్టీ వారిపక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, మెళ్ళం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి సూరమాంబ విగ్రహాల ప్రతిష్టాపన

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** బాలాపూర్ అంజిరెడ్డి కాలనీలో నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి సూరమాంబ దేవాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి ఆలయానికి విచ్చేసి విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను ఉత్సవ కమిటీ వారు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు కళ్లెం ఎల్లారెడ్డి, జూకంటి సురేష్‌గౌడ్‌లతో పాటు కృష్ణంరాజుగౌడ్, ధన్‌రాజ్‌గౌడ్, అరవింద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ బాలికలకు మిఠాయిల పంపిణీ

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ఆదర్శ ఫౌండేషన్ అనాధ బాలికలు చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డికి ఆదివారం రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ఆయనకు పలువురు విద్యార్థులు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ బాలికలకు ఆయన మిఠాయిలు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇంచార్జ్ ప్రదీప్, చైతన్యపురి కార్మికశాఖ అధ్యక్షులు జలంధర్, నాయకుడు సాయి, నవీన్, చింటు, రాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తిదారులను ప్రభుత్వం గుర్తించాలి

**తుర్కయంజాల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** వడ్డెర వృత్తిదారులకు గుట్టలు, క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అధ్యక్షుడు నర్ర పాండు ఆధ్వర్యంలో వడ్డెర సంఘం ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులు నేటికీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని సమాజానికి దూరంగా ఉన్నారన్నారు. వడ్డెర వృత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించాలన్నారు. వడ్డెర బంధును ప్రకటించి వెనుకబడిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు రూపని లోకనాథం, రాష్ట్ర నాయకులు గండికోట సత్యం, మున్సిపాలిటీ నాయకులు నర్ర. శ్రీధర్, వేముల. మల్లేష్, వరికుప్పల అంజి, వరికుప్పల శ్రీను, ఒర్సు శ్రీను, ఒర్సు వెంకన్న, వేముల వాసు, సైదులు, వెంకటయ్య పాల్గొన్నారు.

## బిజెపిలో కార్యకర్తలకు గుర్తింపు లేదు

**ఉప్పల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్ బిజెపిలో కిందిస్థాయి కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడంలేదని, పార్టీకోసం పనిచేసిన తనలాంటి వారిని బహిష్కరించడం సబబు కాదని బిజెపి మాజీ అధికార ప్రతినిధి ఇలిటం నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి పార్టీని కరుమరుగయ్యేలా కొంతమంది చేస్తున్నారని, పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. తనకు షోకాజ్ ఇవ్వకుండా పార్టీనుంచి బహిష్కరించడం సబబుకాదని, బిజెపిలో కిందిస్థాయి కార్యకర్తలను కొందరు నేతలు ఎదగనీయడం లేదని, పార్టీ విషయాలను ప్రశ్నించినందుకే తనపై వేటు వేశారని, త్వరలో కార్యచరణ రూపొందించి పార్టీలో జరుగుతున్న అన్యాయాలపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ కార్యాలయం ప్రారంభం

**వనస్థలిపురం, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యాలయాన్ని హైదరాబాద్ కోఠి వైద్య విధాన పరిషత్ ఆవరణలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి.నారాయణ, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబుయాదవ్, కనీస వేతనాలు సలహా మండలి బోర్డ్ మెంబర్ శివశంకర్, ఇఎస్ఐసి బోర్డ్ మెంబర్ మారన్నలు హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దుర్గం శ్రీనివాస్ డాక్టర్ గంధం శాంతికుమార్‌గౌడ్, బిక్షపతి, సుభాష్ రఫియుద్దిన్, నర్సింగ్‌రావు రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌కెపురం డివిజన్ గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ఉపేందర్‌రెడ్డి, గట్ల రవీంద్రతో కమిటీ సభ్యులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ప్రతి సంవత్సరం కొత్తపేట పివిటి మార్కెట్ నుండి నిమజ్జనానికి భారీగా తరలి వెళ్లే గణనాథులకు స్వాగత కమిటీ అందరీ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్‌గా చిలుక ఉపేందర్‌రెడ్డి, అధ్యక్షునిగా, ఫౌండర్ అధ్యక్షుడు గట్ల రవీంద్ర(హైటెక్ రామ్), ముఖ్యసలహాదారుగా నల్లెంకి ధనరాజ్‌గౌడ్, ఏవి.రావు, పి.ఆనంద్‌కుమార్, సురేంద్రకుమార్, కృష్ణారెడ్డి, వినోద్‌కుమార్, అముదా శ్రీకాంత్, కార్యదర్శిగా తలాటి రమేష్‌నేత, కోశాధికారిగా రాళ్లబండి హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా మురళీ, చౌకీ సుమన్, రామకృష్ణగౌడ్, శేఖర్‌ముదిరాజ్, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, అక్బర్, కళ్యాణ్‌యాదవ్, నబీ, దినేష్‌సింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా, జాయింట్ సెక్రటరీలుగా తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్, అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే భారీ ఎత్తున స్వాగత వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, మంచినీళ్లు, ప్రసాదాలు భక్తులకు అందజేస్తామని తెలిపారు.

## కర్మన్‌ఘాట్ ధ్యానాంజజనేయస్వామి దేవాలయం చైర్మన్‌గా నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** చారిత్రక నేపథ్యం కలిగి రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా ఉన్న కర్మన్‌ఘాట్ ధ్యానాంజజనేయస్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్‌గా నల్ల రఘుమారెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్‌గా అవకాశం రావడం ఆంజనేయస్వామి తనకు కల్పించిన అదృష్టంగా భావిస్తానన్నారు. భక్తులు, పాలక మండలి సహకారంతో మరింత ఆలయాభివృద్ధి చేస్తామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. సోమ వారం పాలక మండలి చైర్మన్‌గా రఘుమారెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## సమస్యలపై కాంగ్రెస్ పోరాటం : రాగిడి



బస్తీ నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి, శివారెడ్డి తదితరులు

**రామంతాపూర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ నిద్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్ అభివృద్దిలో వెనుకబడి పోయిందన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా పాలకులు కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. డివిజన్ పరిధిలోని మధురానగర్, యాదయ్య హోటల్, నవరంగ్‌గూడ, కామాక్షిపురం, వాసవినగర్, రాంరెడ్డినగర్, వెంకట్‌రెడ్డినగర్‌లో సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడిచినా పేదలకు చేసిందేమి లేదన్నారు. సమస్యలపై పోరాటం తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మేకల శివారెడ్డి, కంది ఆగిరెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్, కాలేరు జైనవీన్, దర్శనం వినోద్, పోలిపాక అంజయ్య, ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్, పత్తికుమార్, సంజయ్‌జైన్, గణేష్‌నాయక్, అబ్దుల్ రషీద్, షేక్ మదర్‌వలీ, సుధాకర్‌శెట్టి, వంజరి సంతోష్, అనిల్ కుమార్, కిషన్‌నాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్న రోడ్లకు నిధులు మంజూరు చేయలేదు ఎందుకు?: నవారు మల్లారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో అధ్వాన్నంగా ఉన్న ప్రధాన రోడ్లను తక్షణమే నిర్మించాలని కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి గుంతలతో రాళ్లు తేలి ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉన్న 24వ డివిజన్‌లోని ఎంఆర్‌ఆర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీల మీదుగా రాజీవ్ గృహకల్పకు వెళ్లే ప్రధాన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో కార్పొరేషన్‌లోని డివిజన్లలో అభివృద్ధి పనులు జరిపిస్తున్నామని హడావుడి చేస్తున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అల్మాస్‌గూడలో నిత్యం వేలాది మంది ప్రయాణించే ప్రధాన రోడ్డును ఎందుకు విస్మరించారో, ఈ రోడ్డుకు ఎందుకు నిధులు కేటాయించలేదో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే పాలకులు స్పందించి ఈ రోడ్డు పనులు ప్రారంభించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి అనిల్, సత్తిరెడ్డి, తిరుమలేష్, వంశీ, నిరంజన్, తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలను అభివృద్ధి చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డిని ఆశీర్వదించాలి



సబితారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న కార్పొరేటర్, కాలనీ సంఘాలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కోట్లాది రూపాయల నిధులతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేస్తున్న మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెన్నంటే ప్రజలు ఉండి ఆశీర్వదించాలని 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణంటి అర్జున్ పిలుపునిచ్చారు. డివిజన్‌లో రూ.1.40 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆదివారం ఆయన పలు కాలనీ సంక్షేమసంఘాలు, స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా హెచ్ఎండిఎ నిధులు రూ.30 లక్షలతో గాంధీనగర్ సర్కిల్ నుండి జర్నలిస్టు కాలనీ, 9 హిల్స్, శ్రీమారుతీనగర్‌ల మీదుగా సప్తగిరి కాలనీ వెళ్లే రహదారి వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులను, వసంత విహార్ ఫేజ్-2 నుండి చంద్రవిహార్ కాలనీ వరకు రూ.30 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను, రాళ్ళగూడెం ముత్యంరెడ్డి కాలనీ నుండి జనప్రియా విల్లాస్ వరకు రూ.30 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను, అదే విధంగా కార్పొరేషన్ జనరల్ ఫండ్ రూ.50 లక్షలతో సప్తగిరి కాలనీ నుండి 9 హిల్స్, వసంత విహార్ ఫేజ్-1 వరకు ఏర్పాటు చేయనున్న యుజిడి పనులను, లిబ్రా కాలనీ కాలనీ సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ కనీవినీ ఎరగని రీతిలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరిపిస్తున్న సబితారెడ్డికి ఆయన ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టు వెంకటేష్, కర్ణకోట నరేష్, రామ్మోహన్, శర్మ, మకట్, భగవాన్, శ్రీశైలం, తిరుపతయ్య, మూర్తి, వేణు, మాధవరెడ్డి, పార్వతమ్మ, అరుణ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేద జంటకు మొగుళ్లపల్లి ఉచిత వివాహం

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబానికి చెందిన ఓ జంటకు మొగుళ్ళపల్లి యువసేన ఆధ్వర్యంలో ఆదివారం సాంప్రదాయబద్ధంగా ఉచిత వివాహాన్ని నిర్వహించారు. మొగుళ్ళపల్లి యూవసేన ఉపేందర్ ఆధ్వర్యంలో 208వ ఉచిత వివాహం దిడ్డి సందీప్‌తో ప్రేమలతకు హిందు సంప్రదాయంతో బంగారు పుస్తె, మట్టెలు, బట్టలు, స్టీల్ సామాగ్రి అందజేసి వేద బ్రాహ్మణులతో వివాహం జరిపించారు. అనంతరం అందరికీ భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు డిసిపి పోలా విజయకుమార్ హాజరై నూతనదంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మొగుళ్ళపల్లి ఉపేందర్‌గుప్తా, అమెరిశెట్టి బిక్షపతి, మాదవి, రాజు,రాజేష్, అలంపల్లి ప్రసాద్, రామిని విజయ్, బస్సా శ్రీనివాస్, అరుణ్, పెద్ది చంద్రమౌళి, సత్యనారాయణ, బొగ్గారాపు వెంకటేశం, ఆంజనేయులు, ఎర్రం కృష్ణమూర్తి, చొప్పవరపు పవన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బొడ్రాయి పునః ప్రతిష్ట కార్యక్రమం



పూజలు చేస్తున్న శ్రీలత శోభన్‌రెడ్డి, బండ కార్తికారెడ్డి తదితరులు

**తార్నాక, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** కొన్నేళ్ల తరువాత లాలాపేట్‌లో బొడ్రాయి పునః ప్రతిష్ట కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా నాయకులు, ప్రజలు ఒక్కటై వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆదివారం బొడ్రాయి, బోనాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పునఃప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలు పాల్గొని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ప్రత్యేకంగా బైండ్లవారి పూజలు చేశారు. ఈ వేడుకలకు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తికచంద్రారెడ్డి, బీజేపీ నాయకులు బండ చంద్రారెడ్డితోపాటు కాంగ్రెస్ నాయకులు నాగులూరి సాయిబాబా, నోముల ప్రకాష్‌గౌడ్ వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వంజరి ముత్తయ్య, సెక్రటరీ గణేష్‌ముదిరాజ్, మురళీగౌడ్, అనిల్‌గౌడ్, సునిల్‌ముదిరాజ్, కిషోర్‌యాదవ్, చింతల కృష్ణస్వామి, సంతోష్, కిరణ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి : బలాల



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్‌పేటలోని సఫైర్ ఫంక్షన్ హాల్‌లో బీసీలు, ఎంబిసిలకు చెందిన సుమారు 252 మంది కులవృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే బలాల పంపిణీ చేశారు. అర్హులైన బీసీలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మలక్‌పేట నియోజకవర్గంలోని ప్రజలందరి సంక్షేమానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సురేందర్, ఆశన్న, యాసిన్, యుగంధర్‌తో పాటు నాయకులు సుమంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితులు సాగు చేసిన భూమిని వారికే ఇవ్వాలి : బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్2లో గతంలో దళితులు సాగుచేసిన భూమిని వారికే ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మిగులు భూమికోసం 32 రోజులుగా దీక్ష చేస్తున్న దళితకుటుంబాలకు ఆయన సంఘీభావం తెలిపి శనివారం రాత్రి దీక్ష చేస్తున్న స్థలంలో వారితో పాటు బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల న్యాయమైన డిమాండ్‌ను 15 రోజుల్లో తీర్చకపోతే యూత కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సామ భాస్కర్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



రాష్ట్ర మేరు సంఘం బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న లక్ష్మారెడ్డి

**ఉప్పల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** మేరు కులస్థుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర మేరు యువత ఆధ్వర్యంలో విజయపురికాలనీలోని గోవర్ధన్ అకాడమీలో జరిగిన మేర యువత బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మేరు కులస్థుల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి చేయూత అందిస్తానని తెలిపారు. మేర బ్యాడ్మింటన్ క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు రూ.33వేల బహుమతిని ప్రకటించారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అదే విధంగా బిజెపి మాజీఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుడ్డేటి అరుణ్‌కుమార్, కె.రమేష్, కొవ్వూరి చంద్రకాంత్, ఎం.శ్రవన్‌కుమార్, కర్నె దరణి, పెండ్యాల గిరిధర్, జవహర్‌నగర్ కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్ మేరు, తెలంగాణ మేరు జెఎసి కో కన్వీనర్ సింగ్ విష్ణు, మేరు కవులు, కళాకారుల సంఘం నేత కొత్తకొండ కరుణాకర్, బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్, ఏమాండ్ల రాంరెడ్డి, ఎస్.వినోద్‌రెడ్డి, పంగ రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు కేసీఆర్ ప్రత్యేక ప్రాధాన్యత: ఉప్పల

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. నాగోల్ మమతనగర్‌లో జరుగుతున్న స్టేట్ తైక్వాండో 39వ ఛాంపియన్ షిప్ 2023 పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో స్పోర్ట్స్ స్టేడియంలు నిర్మిస్తూ ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. దీంతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కూడా వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఇండియన్ సినీ సెంట్రల్ బోర్డు సభ్యుడు డాక్టర్ మొగుళ్లపల్లి ఉపేందర్‌గుప్తా, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్‌యాదవ్, మనోజ్‌కుమార్, శ్రీకాంత్, కిషోర్‌కుమార్, సోమేష్‌కుమార్, మల్లారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఇంద్రసేనారెడ్డి కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మూసారంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని సలీంనగర్‌లో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బిజెపి జాతీయ నాయకుడు నల్లు ఇంద్రసేనారెడ్డితో కలిసి ఆమె సందర్శించి బూత్ లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో చెక్ చేసుకోవాలని ఓటర్ గుర్తింపు కార్డు ఉన్నా ఓటర్ లిస్టులో పేరు లేకపోతే ఓటు వేసేందుకు అర్హులు కారని వివరించారు. డిలీట్ అయిన ఓటును నమోదు చేసుకోవాలని, అదే విధంగా ఓటర్ సవరణలు కొత్త ఓట్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందడి సురేందర్‌రెడ్డి, కొప్పుల దినేష్, లక్ష్మణ్, గణేష్, ఎస్ఎఫ్ఏలు శ్రీనునాయక్, శ్రీను, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హార్స్ రేసింగ్ గ్లామర్, క్రీడా స్ఫూర్తి సమ్మిళితమైన క్రీడ : మంచు లక్ష్మి

**మలక్‌పేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** హార్స్ రేసింగ్ గ్లామర్, క్రీడా స్ఫూర్తి, సమ్మిళితమైన క్రీడ అని ప్రముఖ సినీనటి మంచు లక్ష్మి పేర్కొన్నారు. మలక్‌పేట్‌లోని హైదరాబాద్ రైస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన రేస్ 2 విన్ డెక్కన్ కోల్ట్స్ ఛాంపియన్ షిప్ స్టేక్స్‌కు ఆమె హోస్ట్‌గా విచ్చేశారు. వ్యవస్థాపకులు వై. గోపీరావుతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ మనం క్రికెట్‌కు తప్ప మరే ఇతర క్రీడలకు సమయం కేటాయించడం లేదని హార్స్ రేసింగ్ ఆనిమల్, మనుషులతో కలిసి నిర్వహించే ఆట అని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి గుర్రాలు అంటే చాలా ఇష్టమని తెలిపారు. నగరంలో మంచి రేస్ కోర్స్ ఉందని కితాబునిచ్చారు. హార్స్ రేసింగ్ కింగ్ ఆఫ్ స్పోర్ట్స్ అని పేర్కొన్నారు. సెలబ్రెటీలు మంచు లక్ష్మి, జొన్నలగడ్డ యోగితా బిహాని, శుబ్రా అయ్యప్ప, శృతి చౌహన్,రేస్‌కోర్స్ క్లబ్ చైర్మన్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.